Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 17 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఆ సర్క్యులర్ మాకొద్దు

**ఓయూలో విద్యార్థి, అధ్యాపకుల సంఘాల డిమాండ్, నిరసన.. సర్క్యులర్ దహనం**



హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 16: ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళనలు, ధర్నా లను నిషేధిస్తూ ఈ నెల 13న వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ. నరేశ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సర్క్యులర్‌ను విద్యా ర్థి, అధ్యాపక సంఘాలు వేర్వేరుగా ముక్తకంఠంతో ఖండించాయి. ఓయూలో విద్యార్థుల ఆందోళనలను నిషేధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కాగా ఆదివారం సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు.



# చర్చకు మేం సిద్ధం!

## కేసీఆర్ మీరు సిద్ధమా.. లక్షల్లో జీతం తీసుకుంటూ ఫాంహౌస్‌లో విశ్రాంతి తగునా?

**ప్రాజెక్ట్‌లపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందిస్తున్నరు..**

**పిల్ల కాకులతో నాకెందుకు? దమ్ముంటే బయటకు రండి కేసీఆర్**

**బీఆర్ఎస్ అధినేతకు సవాల్ విసిరిన ముఖ్యమంత్రి**

**కేసీఆర్ ఎప్పటికీ తెలంగాణ జాతిపిత కాదు..**

**ఆ అర్హత ఉన్నవారు కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ సార్**

**స్టేషన్‌ఘన్‌పూర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**జనగామ, మార్చి 16:** 'ప్రజలు ప్రతిపక్ష హోదా ఇస్తే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు.. ప్రాజెక్టులపై మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతున్నరు. పిల్లకాకులతో నాకెందుకు? కేసీఆర్ దమ్ముంటే మీరు బయటకు రండి.. ఏ ప్రాజెక్టుపై చర్చించేందుకైనా మేం సిద్ధం. మీరు సిద్ధమా?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. నెలకు లక్షల్లో జీతం తీసుకుని ఫాంహౌస్‌లో కూర్చుంటున్నారని విమర్శించారు. 'అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటా.. లేదంటే ఫాంహౌజ్‌లో పడుకుంటా..' అన్నట్టుగా కేసీఆర్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని ప్రజలకు బీఆర్ఎస్ చేతిలో పెడితే కేసీఆర్ కుటుంబం అందిన కాడికి దోచుకుని, రాష్ట్రానికి అప్పులు మాత్రమే మిగిల్చిందని ఆరోపించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆదివారం సీఎం రూ.800 కోట్లతో చేపట్టనున్న అనేక అభివృద్ధి పనులకు ఆయన వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా స్వయం శక్తి సంఘాలకు 7 ఎలక్ట్రికల్ బస్సులను అప్పగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కల్పిస్తే మొహం చెల్లక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌజ్‌లో పడుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ అనుభవాన్ని, విజ్ఞానాన్ని తెలంగాణ ప్రజల కోసం ఎందుకు వాడడం లేదని నిలదీశారు. పదేళ్ల పాటు గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు రూ.6,500 కోట్ల చొప్పున మిత్తి కట్టాల్సి వస్తోందని వాపోయారు. పంటలకు ఉచిత కరెంటు ఇస్తున్నామన్న వంకతో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.40 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టిందని తెలిపారు. విద్యుత్ శాఖ, సింగరేణికి కూడా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి మిత్తిగా – మిగతా 2వ పేజీలో

# కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం ఫెయిల్

**నీళ్ల వాటా కోసం కొట్లాడిన నేత కేసీఆర్**

**ఆయన కృషితోనే సెక్షన్ సాధన**

**అసెంబ్లీ నుంచి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అనైతికం**

**తెలంగాణ జాతిపిత కేసీఆర్: మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, మార్చి 16:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం తోనే కృష్ణా జలాలు ఏపీకి తరలిపోతున్నాయని, 24 శాతం వాటాను వాడుకోవడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండి పడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీ సరైన ప్రాజెక్టులు కట్టకపోవడమే కారణమని అభిప్రాయప డ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు కాబట్టే కృష్ణా జలాల్లో హక్కుగా రావాల్సిన వాటా రాబట్టేందుకు నాడు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిశారని, సుప్రీంకోర్టు మెట్లు కూడా ఎక్కి సెక్షన్ సాధించారని గుర్తుచేశారు. నీటి పంపకాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరగడానికి కారణం ఆదిత్యనాథ్‌దాస్ అని, సీఎం రేవంత్ రెడ్డి ఆయన్ను సలహాదారుగా ఎలా పెట్టుకుంటారని ప్రశ్నించారు. పోతిరెడ్డిపా డుపై కొట్లాడిన ఏకైక కాంగ్రెస్ నేత పీ జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) మాత్రమేనన్నారు. ఈ ఏడాది కృష్ణానది లో 24శాతం వాటాను వాడుకోలేని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని దుయ్యబట్టారు. కేసీఆర్ తెలంగాణ జాతిపితగా పేరు తెచ్చుకుంటే.. రేవంత్‌రెడ్డి – మిగతా 2వ పేజీలో

## లిక్కర్ స్కామ్‌లో డీఎంకే నాయకులు

**ఎన్నికల్లో ఓటమి భయంతోనే స్టాలిన్ వితండవాదం**

**బ్రిటిష్ కాలంలోనే త్రిభాష సిద్ధాంతం ప్రారంభం**

**హిందీని బలవంతంగా రుద్దలేదు : కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 16:** లిక్కర్ కుంభకోణంలో అనేక మంది డీఎంకే నాయకుల ప్రమేయముందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కోట్ల రూపాయల ప్రజాధన్నాన్ని దోపిడీ చేసి, ఆ విషయం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రాజకీయం చేస్తున్నారని మండి పడ్డారు. ఆదివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా డీఎంకే పార్టీ అధినేత, తమిళనాడు సీఎం స్టాలిన్ వితండవాదానికి తెరలేపారని ఫైరయ్యారు. దక్షిణ భారతదేశానికి మోదీ ప్రభుత్వం అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందంటూ, దాన్ని ఎదుర్కొంటామనే విధంగా కేంద్ర ప్రభుత్వంపై అనేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామంటూ ప్రకటించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్య అని, ప్రజల దృష్టి మళ్లించేందుకే సమావేశం ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు, డీలిమిటేషన్ అంశంపై డీఎంకే, కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. వచ్చే ఆరునెలల్లో తమిళనాడులో ఎన్నికలు జరగనున్నాయని, – మిగతా 2వ పేజీలో



## డీసీసీలు ఇక పవర్‌ఫుల్!

- పార్టీ జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం
- నామినేటెడ్ పదవులు, టికెట్ల కేటాయింపు ప్రక్రియలో భాగస్వామ్యం
- మీనాక్షి నటరాజన్ ప్రతిపాదనలకు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్
- మారనున్న డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ
- జిల్లాకు ముగ్గురి పేర్లతో ప్యానల్..
- స్థానిక నేతల మొగ్గు ఉన్న వారికే పదవి

**హైదరాబాద్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)లు ఇకపై బలోపేతం కానున్నాయి. పార్టీ జిల్లా అధ్యక్షులకు అధిక ప్రాధాన్యత లభించనుంది. నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ మొదలు స్థానిక సంస్థలు, అసెంబ్లీ, లోక్‌సభ టికెట్ల కేటాయింపులోనూ డీసీసీ అధ్యక్షులను భాగస్వాములను చేయాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. ఈ మేరకు ఆమె చేసిన ప్రతిపాదనకు ఏఐసీసీ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. లోక్‌సభ టికెట్ల కేటాయింపు కోసం ఏఐసీసీ ఏర్పాటు చేసే సెంట్రల్ ఎలక్షన్ కమిటీ (సీఈసీ) తరహాలోనే రాష్ట్ర స్థాయిలో టికెట్ల కేటాయింపు కోసం – మిగతా 2వ పేజీలో

## సునీత రాకకు వేళాయే

**ఐఎస్ఎస్‌తో క్రూ10 మిషన్ అనుసంధానం సక్సెస్.. ప్రకటన విడుదల చేసిన నాసా, స్పేస్ఎక్స్**

**న్యూఢిల్లీ, మార్చి 16:** స్పేస్ఎక్స్, అమెరికా అంతరిక్ష సంస్థ(నాసా) సంయుక్తంగా ప్రయోగించిన క్రూ మిషన్, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)తో విజయవంతంగా అనుసంధానమైంది. దీంతో దాదాపు 9 నెలలుగా ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయిన వ్యోమగాములు సునీతా విలియ మ్స్, బుచ్ విల్మర్‌లు మరికొద్ది రోజుల్లో భూమ్మీదకు తిరిగిరానున్నారు. తాము ప్రయోగించిన క్రూ మిషన్ భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 9:40 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమైనట్టు నాసా ప్రకటించింది. ఈ క్రమంలోనే అనుసంధానాన్ని ధ్రువీకరిస్తూ స్పేస్ఎక్స్ ఎక్స్ ఖాతా ద్వారా వీడియోను విడుదల చేసింది. క్రూ మిషన్ ద్వారా ఐఎసెఎస్‌కు వెళ్లిన నలుగురు వ్యోమగాములకు అక్కడ ఉన్న సునీతా విలియమస్, బుచ్ విల్మర్‌లతోపాటు ఇతర సిబ్బంది స్వాగతం పలికిన దృశ్యాలు ఆ వీడియోలో



కనిపించాయి. అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో సునీత, విల్మర్‌లు ఈ నెల 19న భూమ్మీదకు వచ్చే అవకాశం ఉంది.

## రాజీవ్ యువ వికాసం నేడు షురూ

**డిప్యూటీ సీఎం భట్టితో కార్పొరేషన్ల చైర్మన్ల భేటీ**

**పథకం విధివిధానాలపై చర్చ**



**హైదరాబాద్, మార్చి 16:** రాజీవ్ యువ వికాస పథకం విధి విధానాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం ప్రజాభవన్‌లో సమీక్ష నిర్వహించారు. సోమవారం నుంచే ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. నిరుద్యోగుల కోసం తీసుకొస్తున్న ఈ పథకానికి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి, అర్హులను ఎంపిక చేయనుంది. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ కార్పొరేషన్లు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. సోమవారం నుంచి వచ్చే నెల 5 వరకు యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్లతో ప్రభుత్వ రాయితీ రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించింది. సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణకు నాంది పలికింది కాంగ్రెస్

- గోదావరి, మూసీ జలాలు వచ్చే విధంగా కృషి
- పామాయిల్ తోటలతో రైతులకు లాభదాయకం
- ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

- 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 17 మార్చి, 2025


## లిక్కర్ స్కామ్‌లో డీఎంకే నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికల్లో డీఎంకే ఓడిపోనుందని, ఆ పార్టీ పాలన, స్టాలిన్ కుటుంబ అవినీతి, దోపిడీ, నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు. దాన్నుంచి తప్పించుకోవడానికి రాజకీయ నాటకాలు ఆడేందుకు స్టాలిన్ సిద్ధమయ్యారని ఆరోపించారు. ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, డీలిమిటేషన్‌ను బూచీగా చూపి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టింది కాదని, 1986లో కాంగ్రెస్ హయాంలోనే డీఎంకే మిత్ర ప్రభుత్వం దీన్ని ప్రవేశపెట్టినట్టు గుర్తుచేశారు. అప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. హిందీయేతర రాష్ట్రాల్లో స్థానిక భాషలను ప్రోత్సహించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నట్టు చెప్పారు. త్రిభాషా సిద్ధాంతం బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైందని, నరేంద్ర మోదీ కొత్తగా ప్రవేశపెట్టలేదన్నారు. స్వతంత్ర భారత మొదటి గవర్నర్ జనరల్ సీ రాజగోపాలాచారి ఆలోచనలతోనే త్రిభాషా సిద్ధాంతం వచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కొఠారీ కమిషన్ త్రిభాషా సిద్ధాంతాన్ని మరింత బలపరిచిందని, ఇవన్నీ డీఎంకే నాయకత్వానికి బాగా తెలుసన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఏ రాష్ట్రంపైనా హిందీని బలవంతంగా రుద్దలేదని స్పష్టం చేశారు.

## నా సినిమాకు రాజకీయంతో సంబంధం లేదు

### దర్శకుడు చూపెట్టిన ఫొటో చూసి కనెక్టయ్యా
### పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, మార్చి 16:** తాను నటించబోయే సినిమాకు రాజకీయంతో ఎలాంటి సం బంధం లేదని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. 'జగ్గా రెడ్డి.. ఏ వార్ ఆఫ్ లవ్' పేరుతో నిర్మించనున్న సినిమాలో నటిస్తున్న సందర్భంగా ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 3 నెలల కింద సినిమా డైరెక్టర్ రామానుజం తనకు చూపెట్టిన ఫొటో చూసి కనెక్టయ్యానని తెలిపారు. 2013 నుంచి తనలాంటి వ్యక్తి కోసం చూస్తున్నానని, సినిమా తీసేందుకు సమయమిస్తారా? అని డైరెక్టర్ అడిగారని జగ్గారెడ్డి వివరించారు. సినిమాకోసం సమయం ఇవ్వలేనేమోనని అనుకున్నానని, కానీ డైరెక్టర్ చూపెట్టిన ఫొటో చూసి కచ్చితంగా నటించాలని నిర్ణయించుకున్న ట్టు చెప్పారు. సినిమా క్యాప్షన్ 'ఏ వార్ ఆఫ్ లవ్' అనేది తనకు కథ చెప్పే ముందే రాసుకున్నారని ఆయన వెల్లడించారు. చిత్రకథలో తన లవ్ స్టోరీకి సంబంధం లేదని, డైరెక్టర్‌కు తన ప్రేమ గురించి చెప్పాక స్టోరీ లైన్ మార్చారని వెల్లడించారు. ఈ చిత్రం లో విద్యార్థి నాయకుడిగా, కౌన్సిలర్‌గా ఉన్నప్పటి అంశాలు ఉంటాయని జగ్గారెడ్డి తెలిపారు. మొన్నటి ఢిల్లీ టూర్ తనను పూర్తిగా మార్చివేసిందని, ఈ పరిణామాలు ఎటు పోతా యో తెలియదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉగాది రోజు సినిమా షటిం గ్ ప్రారంభం అవుతుందన్నారు.

## గ్రూప్ 1పై అనుమానాలు నివృత్తి చేయాలి

### గ్రూప్2లో 13 వేలమందిని ఎందుకు అనర్హులుగా ప్రకటించారు?
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్న



**హైదరాబాద్:** గ్రూప్ 1 ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నివృత్తి చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 వర్సిటీలవిద్యార్థుల ప్రతినిధులు ఆదివారం కవితను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్‌కు, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్ నంబర్లు జారీచేయటంపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దాదాపు 13 వేల మంది గ్రూప్ 2 అభ్యర్థుల ఫలితాలు టీజీపీఎస్సీ వెల్లడించలేదని, ఏ కారణంతో వారిని ఇన్వాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భాషలో మరింత విస్తృతంగా సాహిత్యం రావాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలంగాణ భాషలో కవితలు, కథల పోటీ'లకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ భాషలో కవితలు, కథలు రాసి మే 30వ తేదీలోపు hari-daasaraswathiraj@gmail. comకు మెయిల్ చేయాలని, వివరాలకు 9948032705 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## సింగరేణి ప్రైవేటీకరణకు కుట్ర

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 16:** కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ సర్కారు కలిసి తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందన్నారు. ఆదివారం కేటీఆర్ ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామన్నారు.

#### ఓయూలో ప్రజాస్వామ్యం ఖూనీ

ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను కేటీఆర్ ఖండిస్తూ ఆదివారం ట్వీట్ చేశారు. విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పాలనను ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూ డదంటూ అల్టిమేటం జారీ చేయడం అనేది ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విద్యార్థుల పట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని మార్చుకోకపోతే గుణపాఠం తప్పదన్నారు.

# డీసీసీలు ఇక పవర్‌ఫుల్!



(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసే కమిటీల్లో డీసీసీ అధ్యక్షులను నియమించాలని ఆమె ప్రతిపాదించినట్టు తెలుస్తోంది.

#### సిఫారసులు, లాబీయింగ్‌కు చెల్లుచీటీ

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సంస్థాగతంగా భారీ మార్పులు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు ప్రధాన నాయకుల సిఫారసు, లాబీయింగ్ ప్రాతిపదికన జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల నియామక ప్రక్రియ ఇకపై పూర్తిగా మారిపోనుంది. మీనాక్షి నటరాజన్ మార్కు డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో కనిపించనుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. పార్టీలో జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవులు కీలకమైనందున పీసీసీ అధ్యక్షుడి పర్యవేక్షణలో ఈ మూడు స్థాయిల్లోని పదవులను పకడ్బందీగా భర్తీ చేయాలని ఆమె యోచిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షుల నియామకంలో సిఫారసులకు కాకుండా స్థానిక నాయకత్వం అభిప్రాయాలకు ప్రాధాన్యతనివ్వాలని పార్టీ ఇన్‌చార్జి భావిస్తున్నారు. అందులో భాగంగా డీసీసీ అధ్యక్ష పదవుల కోసం జిల్లాకు మూడు పేర్లతో ప్యానెల్ తయారు చేయాలని, ఆ మూడు పేర్లపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయసేకరణ జరిపి, ఎవరికి ఎక్కువ మొగ్గ కనిపిస్తే వారిని డీసీసీ అధ్యక్షులుగా నియమించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుత కసరత్తు నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకానికి కొంత సమయం పడుతుందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి.

#### త్వరలో టీపీసీసీ కార్యవర్గం!

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీపీసీసీ కార్యవర్గం కూడా త్వరలోనే వస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతానికి పీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20 మంది వరకు ఉపాధ్యక్షులను నియమిస్తారని, ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యదర్శులు, అధికార ప్రతినిధులు తదితర పదవులు ఆ తర్వాత ప్రకటిస్తారని సమాచారం. వాస్తవానికి దీపాదాస్ మున్షీ ఇన్‌చార్జిగా ఉన్నప్పుడే పీసీసీ కార్యవర్గంపై కసరత్తు జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు మున్షీతో భేటీ అయి టీపీసీసీ కార్య వర్గం కోసం కొంత కసరత్తు చేశారు. అయితే మీనాక్షి బాధ్య తలు తీసుకున్న తర్వాత ఈ జాబితాను పూర్తిగా పక్కన పెట్టారని, పార్టీలో సీనియార్టీ, గతంలో నిర్వహించిన పదవుల ప్రాతిపదికన ఆమె జిల్లాల వారీగా జాబితాను తయారు చేస్తున్నట్టు సమాచారం. నెలాఖరుకు కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది.

#### మంత్రివర్గ విస్తరణకూ మోక్షం?

రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణ అంశాన్ని కూడా పరిష్కరించాలని ఏఐసీసీ నిర్ణయించింది. ఇందుకోసం పలుమార్లు రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపిన ఢిల్లీ పెద్దలు ఓ అభిప్రాయానికి వచ్చారని, సామాజిక కోణంలో ఐదు లేదా ఆరు బెర్తులు భర్తీ చేసే విధంగా త్వరలోనే గ్రీన్‌సిగ్నల్ వస్తుందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి. అంతా సవ్యంగా జరిగితే నెలాఖరులోపు మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సమాచారం. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల జాబితాకు కూడా క్లియరెన్స్ ఇప్పించేందుకు మీనాక్షి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.




# చర్చకు మేం సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకులకు రూ.1.53 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రం లో లోటు బడ్జెట్‌లో ఉన్నా తాము సంక్షేమంలో మాత్రం వెనకడుగు వేయడం లేదని వివరించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తున్నామని వెల్లడించారు. ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై నిత్యం బురద జల్లుతున్నారని మండిపడ్డారు.

#### అవరోధాలు అధిగమించి అభివృద్ధి..

ఎన్ని అవరోధాలు ఎదురైనా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, ఆ ఆదాయాన్ని తిరిగి పేదలకు పంచుతామని సీఎం అన్నారు. 14 నెలల పాలనలో ఇప్పటికే రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, పేదల ఇండ్లకు ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, 25 లక్షల మందికి పైగా రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో రూ.7,620 కోట్లు జమ చేశామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే 55 వేలకు పైగా పభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.

#### అది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం..

నాటి కేసీఆర్ సాగునీటి కోసం రూ.లక్షా 81 వేల కోట్లు ఖర్చు చేశారని, వాటిలో కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే రూ.లక్ష కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. అంత భారీగా ఖర్చు చేసినా ఆ ప్రాజెక్టు మూడేళ్లలోనే కట్టుడు అయింది.. కూలుడూ పూర్తయిందని ఎద్దేవా చేశారు. కూలిన ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలంటే మళ్లీ రూ.వేల కోట్లు ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. నిజానికి అది కాళేశ్వరం కాదని, కూలేశ్వరం ప్రాజెక్టు అని అభివర్ణించారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన జూరాల, బీమా, నెట్టంపాడు, కోయల్ సాగర్, దేవాదుల, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ తదితర ప్రాజెక్టులే ఇప్పుడు తెలంగాణను సస్యశ్యామలం చేశాయని, కాళేశ్వరంతో రైతులకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేశారు.

#### హైదరాబాద్‌ను తలదన్నేలా వరంగల్..

హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తానని సీఎం హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే ఇప్పటికే వరంగల్ నగర అభివృద్ధికి రూ.6,500 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు వంటి ఉద్యమ నేతలు పుట్టిన ఈ ప్రాంతమంటే తనకెంతో అభిమానమని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. తాను ఎంపీ ఎలక్షన్ల సమయంలో కడియం కావ్యను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాటిచ్చానని, అన్నట్టుగానే మామునూరు ఎయిర్‌పోర్టుకు మార్గం సుగమం చేసి ఇక్కడికి వచ్చానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్‌కు ఔటర్ రింగురోడ్డు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వచ్చాయన్నారు. పదేళ్ల నత్తనడకన సాగిన కాళోజీ కళాక్షేత్రం పనులను తాము యుద్ధప్రాతిపదికన పూర్తి చేసినట్లు తెలిపారు. మరోవైపు ఉమ్మడి వరంగల్‌లోని స్టేషన్‌ఘన్‌పూర్‌కు రూ.800 కోట్లు మంజూరు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఇచ్చిన మాట నిలుపుకున్నానని సీఎం చెప్పారు. స్టేషన్‌ఘన్‌పూర్‌కు వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధిని చాటుకున్నామని వ్యాఖ్యానించారు.

## కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

బూతుపితగా పేరు తెచ్చుకున్నారని దుయ్యబట్టారు. శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగంపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్‌ని పట్టుకొని కాల్చిపారేయాలని మాట్లాడినవ్, ప్రగతి భవన్‌ని పేల్చి పారేయాలన్న విషయాలు గుర్తుకులేవా అని అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఎలాంటి అన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడకపో యినా ఆయన్ను సస్పెండ్ చేశారని అసహనం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు సీతక్క, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫార్మాసిటీ ప్రాంతంలో పాదయాత్రలు చేసి కాంగ్రెస్ అధికారంలోకొస్తే వారి భూములు వారికి ఇస్తామని చెప్పారని, ఇప్పుడు వాటిని తిరిగి ఇవ్వకపోగా.. మరో 15,000 ఎకరాలను సేకరిస్తామని నోటిఫికేషన్లు ఇస్తున్నారని దుయ్యబట్టారు. పదేండ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశానికి దిక్సూచిగా నిలిచిన కేసీఆర్ లాంటి నాయకుడిని పట్టుకొని మార్చురీకి పంపాలని మాట్లాడుతావా? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్‌ను ఉద్దేశించి మార్చురీ అని వాఖ్యలు చేసిన.. 24 గంటల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారన్నారు. రుణమాఫీపై డెడ్‌లైన్లు మారుతున్నాయి కానీ, మాఫీ మాత్రం కావడం లేదన్నారు. ఎక్కడైనా సంపూర్ణ రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానన్నారు. లేకపోతే రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ముక్కు నేలకి రాసి క్షమాపణ చెప్తారా అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి పతనం ప్రారంభమైందని, రెండోసారి అధికారం అనేది ఆయన కలేనన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఇందుకు నిదర్శనమని హరీశ్ స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి బీజేపీతో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు.

**హామీలు ఏమయ్యాయి..:** మహిళలు తనను అన్నా అని పిలుస్తున్నారని రేవంత్‌రెడ్డి అంటున్నారని, మరి ఆ ఆడపడుచులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆడ బిడ్డలని చూడకుండా జర్నలిస్టులను జైల్లో పెట్టారన్నారు. ఉద్యోగాల మీద అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమన్నారు. కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు అనే పాటలు మొదలయ్యాయన్నారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర రేవంత్‌రెడ్డి చేస్తున్నారని మండపడ్డారు. అ సెంబ్లీ సాక్షిగా దాడులు చేయిస్తానంటూ సీఎం హోదాలో ఉండి మాట్లాడవచ్చునా అని అడిగారు. బీఆర్ ఎస్ పదేండ్లలో రూ.4.17 లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ ఒక్క ఏడాదిలోనే 1 లక్షా 58 వేల కోట్ల అప్పు చేసిందన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణకు నాంది పలికింది కాంగ్రెస్

**తుంగతుర్తి, మార్చి 16:** దేశంలో ఎస్సీ వర్గీకరణ బీసీ కులగనన నాంది పలికింది కాం గ్రెస్ పార్టీ అని, తుంగతుర్తి నియోజకవర్గం గోదావరి, మూసి జలాలతో సస్యశ్యామలం చేయుటకు కృషి చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణన ఏర్పాటుపై కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గోదావరి , మూసి జలాలు తీసుకొని వచ్చి సస్యశ్యామల చేస్తానని హామీ ఇచ్చారు .నియోజక వర్గంలో పునాది కాలువకు 260 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ బీసీ కుల గణన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం సాధించినట్లు తెలిపారు. వ్యవ సాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ నియోజకవర్గంలో 1400 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు సాధించినట్లు తెలిపారు. తిరుమలగిరిలో జూనియర్ కాలేజీ తుంగతుర్తి ప్రభుత్వ దవాఖాన 45 కోట్ల నిధులు రోడ్లకు 13 కోట్లతో



పనులు సాగుతున్నట్లు తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ కుల గణనతో రావన్న రోజుల్లో ఉద్యోగ అవకాశాలు ప్రజా ప్రతినిధులకు అవకాశం ఉన్న ట్లు తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం ప్ర తి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలోప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్ద గళం గిద్దె రామ నరసయ్య, ఎర్ర అనుదీపు కళాబృందం ఆట పాటలతో ఉర్రుతలు గించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపీ కుం దూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మె ల్యే లక్ష్మీకాంతం, మా జీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,తెలంగాణ రైతు సమన్వయ సమితి కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,నల్లగొండ అధ్యక్షుడు శంకర్ నాయక్, యాదా ద్రి అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, నరసయ్య, పాల్గొన్నారు.

# స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుంది: డీజీపి జితేందర్

## వివక్ష లేని సమాజం మహిళల హక్కు. సమానత్వమే మనం వారికిచ్చే గౌరవం... సీపీ సుధీర్ బాబు




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వారి భాగస్వామ్యంతో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడేలా భారీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి జితేందర్ మాట్లాడుతూ, సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి విధి అని తెలిపారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిలా ఇలా విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలోనూ, అతని సుఖసంతోషాలలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తారని, అటువంటి స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే స్త్రీలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా ఉన్నత చదువులు చదివి, వారిలో ఉన్న విభిన్న నైపుణ్యాలను, మేధస్సును ఉపయోగించుకొని వారి అర్హతలకు తగిన విధంగా ఉన్నత ఉద్యోగ అవకాశాలు దక్కించుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.స్త్రీలు ఆత్మగౌరవంతో బతకడం ద్వారా వారి విలువ మరింతగా పెరుగుతుందని, స్వశక్తితో బతకడం అనేది అందుకు మరింతగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. స్త్రీలు తమకున్న నైపుణ్యాలను కోల్పోకూడదని, వారికున్న మేధస్సును సమాజానికి ఉపయోగపడేలా చేయాలని అందుకోసం ఉత్సాహంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను దక్కించుకొని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. మనదేశంలో అధిక సంఖ్యలో ఉన్న యువ జనాభా మనకు గొప్ప సంపద అని, ఆ యువశక్తిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే దేశం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. రోజురోజుకూ ప్రపంచం మరింతగా కొత్త పుంతలు తొక్కుతోందని, అన్ని రంగాల్లోనూ పోటీతత్వం పెరుగుతోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను, శక్తియుక్తులను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, స్త్రీని గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని, స్త్రీని గౌరవించడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమేనని తెలిపారు. మహిళలు తమ నైపుణ్యాలు మరియు మేధస్సును ఉపయోగించుకొని తమ స్వశక్తితో జీవించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరియు ఆత్మగౌరవం మరింతగా పెరుగుతాయని, అందుకు దోహదపడేలా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా దాదాపు 2800 మంది ఉత్సాహవంతులైన మహిళలు ఉద్యోగ అవకాశాల కోసం నమోదు చేసుకోగా వారిలో విభిన్న అర్హతలు, నైపుణ్యాలు కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన మహిళలు తమ వృత్తి జీవితంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల తోడ్పాటును కూడా భవిష్యత్తులో అందిస్తామని కమిషనర్ గారు హామీ ఇచ్చారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ లోని సభ్య కంపెనీలు గొప్ప మనసుతో ముందుకు వచ్చి ఎంతోమంది ఆశావహులైన మహిళలకు ఉద్యోగాలు కల్పించడం అనేది ఎంతో గొప్ప విషయమని ప్రత్యేకంగా అభినందించారు. మహిళలను పురుషులతో సమానంగా చూడడమే మనం వారికి ఇచ్చే గౌరవమని, ప్రతి రంగంలోనూ పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి ఎస్ఓటి రమణారెడ్డి, డిసిపి శ్యామ్ సుందర్, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి మరియు ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు: సేఫ్టీ %ద% సెక్యూరిటి ఫోరమ్:, శ్రీ వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్ సి డి సి. ఎస్ ఎన్ ఐ ఎస్ టి ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, శ్రీ సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్, శ్రీనివాస టూర్స్ %ద% ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్:మిస్టర్ వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..!

### టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.

వాయిస్ టుడే న్యూస్, మార్చి 16 బోడుప్పల్ : కమల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లక్ష్మీనగర్ (హుడా)లో కమల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల్ల పరమేశ్వర్ రెడ్డి

### నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి) :- అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. స్పీకర్ ని అగౌరవపరిచేలా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అహంకార పూర్తిగా వ్యవహరించిన జగదీశ్వర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరును నిరసిస్తూ

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు లో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ పవని రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి ,సీతారాం రెడ్డి ,రాఘవ రెడ్డి,అల్లూరయ్య ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ గారు ,పోచయ్య గౌడ్ ,నాగ శేషు ,బాషా ,సుంకు శ్రీకాంత్ రెడ్డి ,భూపాల్ రెడ్డి ,నాగిళ్ల బల్ రెడ్డి ,ప్రభు గౌడ్ ,మల్ల రెడ్డి ,లింగస్వామి ,నాగరాజ్ ,అనిల్ ,శ్రీకాంత్ ,సాహెబ్ ,శ్రీనివాస్ రెడ్డి ,హీరాలాల్ నాయక్ ,భవాని ,భాగ్యలక్ష్మి ,రాణి ,సునీత ,శ్రీహరి ,సత్యనారాయణ ,షాబుద్దీన్ ,ప్రశాంత్ ,మామిడి శ్రీను ,సుబయ్య ,నాగేశ్వర్ రెడ్డి ,రామలింగం ,నర్సిములు ,సింగం కిరణ్ ,సందీప్ ,చరణ్ ,సాకేత్ ,సంధ్య పాల్గొన్నారు.

## సంపులో దిగి ఊపిరాడక వ్యక్తి మృతి



వాయిస్ టుడే న్యూస్, మార్చి 16 మేడిపల్లి : మేడిపల్లి పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం పల్లి శ్యామల ఆర్వో మల్లికార్జున నగర్ పిర్జాదిగూడ తన కొడుకు పల్లి గణేష్ వయసు 19 సంవత్సరాలు ఒకేషన్ బిటెక్ సెకండ్ ఇయర్ పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ తేది 16/03/2025 నాడు ఉదయం 11 గంటల సమయంలో తన ఇంటి ఓనర్ శ్రీహరి వాటర్ సంపు క్లీన్ చేయలని గణేష్ ను అడుగగా వెంటనే వచ్చి సంపు లోనికి దిగి క్లీన్ చేస్తుండగా ఊపిరి ఆడక చనిపోవడం జరిగిందని ఈ విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి ఎస్.హెచ్.ఓ గోవిందరెడ్డి తెలిపారు.

## డీసీఎం.. మోటార్ సైకిల్ డీ... వ్యక్తి మృతి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ భగాయతులో డీసీఎం,మోటార్ సైకిల్ ను.. ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు తెలిసింది. పోలీసులు తెలిపిన ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ 29 ఎటి 72 85 బజాజ్ డిస్కవరీ మోటార్ సైకిల్ పై సిహెచ్ రాజేశ్వర్ (50) నాగోల్ వైపు బాగాయత్తు నుండి వెళ్తుండగా వెనుక పైపు నుంచి వచ్చిన డీసీఎం బలంగా ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతునన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## పుష్పాలంకరణ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బిజెపి నాయకుల

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు భాస్కర్ కుమార్తె పుష్పాలంకరణలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మల్లేష్ మురళీకృష్ణ గోపాల్ శ్రీను రాజు మన్మధ గంగాధర్ కోటి లోకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.





## టిపిసిసి ఆదేశాల మేరకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్టలో గల శ్రీనివాస్ నగర్ లో సౌరస్త లో గౌరవనీయులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అవమానించిన జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను టిపిసిసి మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగినది పున్నా రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులకి హెచ్చరిక చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు లిమా ముఖ్యమంత్రి పైన గానీ ,మంత్రులపై గానీ, ఎమ్మెల్యేలపై గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ చేసినచూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్, దండే రాజు, అబేద్, పవన్ ,మరలింగ , జలీల్ , శ్రీనివాస్ గౌడ్ , ముఖేష్ అంజద్ హర్భజన పాల్గొన్నారు.



## రాజకీయ చైతన్యం కోసం మహిళలు అడుగులు వేయాలి....

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరా శోభన్....

సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో రాజకీయ చైతన్యం కోసం మహిళలు అడుగులు వేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరా శోభన్ పేర్కొన్నారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా శోభన్ మాట్లాడుతూ మహిళలకు సహనం ఎక్కువ అని గ్రహించి ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. నేటి సమాజంలో మహిళలకు రాజ్యాధికారం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల సంగమేశ్వర్, సూర్య శ్రావణి మాశెట్టి, రాచప్ప, దినేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి...పేదల ఆరోగ్య పెన్నిధి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన మైలరాం భార్గవి (30), గాజుల రామారం ప్రాంతానికి చెందిన షాజత్ బేగం (88) లు తమ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి ఎల్ఓసీ మంజూరుకై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మైలరాం భార్గవి (30) భర్త మైలారం రమేష్ కు (రూ.1,25,000/-), షాజత్ బేగం భర్త లేట్ షేక్ చంద్ పాషా (రూ.2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొట్టె రామాంజనేయులు కి 40,000/-, నునవత్ శంకర్ కి 40,000/-ల సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు..అనంతరం పలు ఆహ్వానాలను,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గంలో పేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తుందన్నారు..బడుగు,బలహీన ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అని కొనియడారు.. ప్రజా సంక్షేమమే మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యసాధన అన్నారు. మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో మన నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు అవుతున్నాయి అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్

జూబ్లీహిల్స్ 16 మార్చ్ (వాయిస్ టుడే ): బోరబండ సైడ్ 2కాలనీలోని స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో హాజరై ప్రజలతో కలిసి ఉపవాస దీక్షను విరమించిన మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్.. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు పాల్గున్నారు..




## ఆడపిల్లల చదువు ఎంతో ముఖ్యం.....

**తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో మాత్రం రాజీ పడవద్దు.....**

**ప్రైవేట్ స్కూళ్ళ నిర్వహణ సవాళ్ళతో కూడుకున్నది....**

**కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి...**

సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయంలో మాత్రం రాజీ పడవద్దని, ఈ రోజుల్లో చదువుతోనే పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి అన్నారు. ముషీరాబాద్ గాంధీ నగర్ సురభి బాలవిహార్ స్కూల్ దగ్గర ఎస్ఆర్కే గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉదాన్ ఉత్సవ్%-%2025 వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ఈ రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ అనేక సవాళ్ళతో కూడుకున్నదన్నారు. ఈ విషయంలో కరస్పాండెంట్లను అభినందిచాలన్నారు. ఓ వైపు తాము ఉపాధి పొందుతూ, నలుగురికి ఉపాధి కల్పిస్తూ, రేపటి భావి భారత పౌరుల తయారీలో ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులది కీలకపాత్ర ఉందన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. రిటైర్ట్ ఐఏఎస్ అధికారి డా.బి.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుత వ్యవస్థ బాగుపడాలంటే ఎడ్యుకేషన్ ఎంతో అవసరమని, చదువుకున్న పిల్లలే రేపటి భారత దేశాన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో నిలిపేవారని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భారత దేశ రక్షణకై త్రివిధ దళాలగా కాన్సెప్ట్ పైన ప్రీ ప్రైమరీ చిల్డ్రన్స్ మరియు భారతదేశ సంస్కృతి పైన ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులు ఆపై తరగతి వాళ్ళు మాతృ ప్రేమ తండ్రికి గౌరవం ఆడపిల్లల్ని ఏ విధంగా అభిమానించాలని చదువు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి ఇందులో ముఖ్యంగా దశావతారాలు కుంభమేళా నవదుర్గ అవతారాల సాంగ్స్ సాంగ్స్ యొక్క నృత్యాలు తల్లిదండ్రులను అలరించినాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్, కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, అబ్బాస్, డాక్టర్ ఫణి పవన్, ఎస్ఆర్కే గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ సుజాత, గ్రూఫ్ ఆఫ్ చైర్మన్ శివరామకృష్ణ ఆచార్య, విద్యార్థులు, పేరేంట్స్ పాల్గొన్నారు.




## రాజ్యాంగ విరుద్ధంగా ఓబీసీలపై విధించిన క్రిమిలేయర్ ను రద్దు చేయాలి....

**ఆల్ ఇండియా అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి కరుణానిధి......**

సికింద్రాబాద్, మార్చ్16 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజ్యాంగ విరుద్ధంగా ఓబీసీలపై విధించిన క్రిమిలేయర్ ను రద్దు చేయాలని ఆల్ ఇండియా అదర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి కరుణానిధి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విహెచ్, హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, కరుణానిధి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరుణానిధి మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రమోషన్స్ ప్రైవేట్ రంగంలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో ఓబీసీ సంక్షేమానికి తగిన బడ్జెట్ కేటాయించాలని ఓబీసీ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీల బ్యాక్లాగ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఓబీసీల కోసం అప్లికేషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులలో సలింపులు రాయితీలు ఇతర రిజర్వ్ చేయబడిన కేటగిరిలతో సమానంగా పరిగణించబడాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ శాఖలను ప్రైవేటీకరించకూడదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రవికుమార్, దానకర్ణ చారి, చిన్నయ్య, పాండు, రామ్మూర్తి, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణి

సికింద్రాబాద్, మార్చ్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథ నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్, దుస్తులు, నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. వీరితో పాటు వాహనదారులకు, పాదచారులకు బట్టర్ మిల్క్ పంపిణి చేసి వారి దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై సంజీవ కుమార్ మాట్లాడుతూ.. ఎండ తీవ్రత రోజు రోజుకు ఎక్కువ అవుతుందని ప్రజలు తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ ఎండాకాలంలో ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న అనాథ నిరాశ్రయుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఎండ తాకిడితో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హైదరాబాద్ నగరంలోని ప్రధాన కూడలిలలో, అన్ని ఆర్టిసి బస్సు స్టాండ్లలో చల్లని మంచి నీరు అందించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవసభ్యులు రాజేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# భూములు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

**ఆ స్థలాల్లో బీసీ హాస్టల్స్, గురుకులాల నిర్మాణం చేపట్టాలి.....**

**కేంద్రం నుంచి నిధులు తెప్పిస్తా.......**

**రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య......**



సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వం ప్రభుత్వ భూములు అమ్మే నిర్ణయాన్ని విరమించుకోవాలనీ, ఆ స్థలాల్లో రాష్ట్రంలోనీ బీసీ గురుకులాలు, హాస్టల్ లకు సొంత భవనాలు నిర్మించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పల్లి అంజి, నీల వెంకటేష్ అధ్యక్షతన విద్యార్థులతో కలిసి మహా ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. గత మూడేళ్ళుగా భవనాలకు అద్దె చెల్లించడం లేదని... భవన యజమానులు ఖాళీ చేయాలని గొడవలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయా స్థలాలను బీసీ గురుకుల స్కూల్స్ , హాస్టల్స్ లకు కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులు తెప్పించి నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ భూముల అమ్మకంపై ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే విద్యార్థులను ప్రజా భవన్ మంత్రులు ఎమ్మెల్యేల క్వార్టర్స్ లకు తరలిస్తామని హెచ్చరించారు. మంత్రులు ఎమ్మెల్యేలు నివాసాలకు భూములు ఉన్నప్పుడు.. బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు చదువుకోవడానికి స్కూల్స్ కళాశాలలు ఉండడానికి హాస్టల్స్ ఎందుకు నిర్మించారని నిలదీశారు. వారు చదువు కుంటేనే రాష్ట్రం దేశం అగ్రగామిగా ఉంటుందన్న విషయం పాలకులకు తెలవకపోవడం సిగ్గుచేటన్నారు. యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి మాట్లాడుతూ నిశ్శబ్దంగా ఉంటే ప్రభుత్వ భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నందున విద్యార్థి లోకం మేలుకోవాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో హాస్టల్స్ ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక్క హాస్టల్ కు కూడా సొంత భవనాలు లేకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే విధంగా హాస్టల్స్ కళాశాలలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, నందగోపాల్, ప్రభాకర్ రెడ్డి, నిఖిల్ తో పాటు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.



## చట్టాల్లోని లోసుగులే భూ సమస్యలకు కారణం.....

**ఆ లొసగులే ప్రజలకు మరణ శాపంగా మారాయి....**

**రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి.........**

సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): చట్టాల్లోని లొసుగులే భూ సమస్యలకు ప్రధాన కారణమని,చట్టాల్లో ఉన్న లొసగులే ప్రజలకు మరణ శాపంగా మారాయని జాతీయ రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటు పార్థసారథి రాసిన ధరణి భూ భారతి చట్టాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో భూమి అనేది సామాజిక అంశంగా స్థిరపడిందని అన్ని సమస్యలు దానితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు ఆయా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా భూ సమస్యలు తీరడం లేదని వాక్యానించారు. చట్టాల్లో ఉన్న లొసగులే ప్రజలకు మరణ శాపంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాం హయాంలో 1940 లో జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటివరకు సర్వే జరగలేదని ఫలితంగా భూ హక్కులకు సంబంధించి అనేక కొత్త సమస్యలు ఉత్పన్న మవుతూనే ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ సర్కారు పాత చట్టాన్ని మార్చి 2020లో ఆరు ఓఆర్ చట్టాన్ని ధరణి పేరుతో తెచ్చారని చెప్పారు ఆ పోర్టల్ వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా మరిన్ని పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు నిర్వహించిన ప్రజా పాలనలో వచ్చిన లక్ష 30 వేల దరఖాస్తులో 70 వేల పైగా భూ సమస్యలకు సంబంధించినవే నని గుర్తు చేశారు. తెలంగాణలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురాబోతున్న భూ భారతి చట్టం ఎంతవరకు ప్రజలకు మేలు చేస్తుందో వేచి చూడాల్సిందేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, ఎస్ వెంకటేష్, మూర్తి, అడ్వకేట్ సి రామచంద్ర రెడ్డి, రోజా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మత్తు పదార్థాల నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరు పోరాడాలి: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ




సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): భగత్ సింగ్ స్ఫూర్తితో మత్తు పదార్థాల నిర్మూలన దిశగా ప్రతి ఒక్కరు పోరాడాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఎన్సీసీ గెట్ నుండి ఆర్ట్స్ కాలేజీ వరకు 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు టి.నాగరాజు, ఎ.వెంకటేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు జె.కె.శ్రీనివాస్ లు హాజరై రన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ...డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేఖంగా ప్రతి ఒక్కరూ తమ గలం వినిపించాలని చెప్పారు. భగత్ సింగ్ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరు డ్రగ్స్ కి వ్యతిరేఖంగా నడవాలని పిలుపునిచ్చారు. అసలైన భారతదేశాన్ని నిర్మిద్దాం... సే నో టూ డ్రగ్స్ నినాదంతో యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ మత్తులో పడి యువతరం వారి జీవితాలు ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరియైన అవగాహన లేకనే మత్తుకు బానిసలుగా మారుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్, ఎఫ్,ఐ, డి.వై.ఎఫ్.ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షు కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్,జావీద్, హస్మి బాబు, నాయకులు స్టాలిన్, ప్రశాంత్, నాగేంద్ర, దేవేందర్, సహన, రజనీకాంత్ రాజయ్య, హస్మిత,రవి,మాజీ నాయకులు మహేందర్,దశరథ్,విజయ్,శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ కుటుంబానికి న్యాయం చేయాలి......

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**



సికింద్రాబాద్, మార్చు16 (వాయిస్ టుడే ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలో మృతిచెందిన పెద్దపల్లి జిల్లా అంతర్గం గ్రామానికి చెందిన ఆలకుంట సంపత్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ కోరారు. బాగ్ లింగంపల్లి లోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపత్ మ్యాన్ పవర్ సప్లై లైసెన్సు తో కొంత మందిని గల్ఫ్ దేశాలకు పంపారని అయితే అక్కడ సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని నేపంతో కొందరు నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు మల్లి కోర్టు ద్వారా కస్టడీకి తీసుకొని తీవ్రంగా మానసికంగా భౌతికంగా హింసించడం వల్లనే మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి సంబంధిత పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## యూనివర్సిటీ అధికార యంత్రాంగం జారీ చేసిన సర్క్యులర్ ను ప్రతి విద్యార్థి గౌరవించాలి: ఓయూ రిజిస్ట్రార్

సికింద్రాబాద్, మార్చు 16 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో ప్రశాంతమైన విద్యా వాతావణాన్ని కాపాడలనే ఉద్దేశంతో యూనివర్సిటీ అధికార యంత్రాంగం తీసుకున్న సర్క్యులర్ ను ప్రతి విద్యార్ధి గౌరవించాలని ఓయూ రిజిస్ట్రార్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. యూనివర్సిటీలో ధర్నాలు, నిరసనలను నిషేధిస్తూ ఈ నెల 13వ తేదీన యూనివర్సిటీ పాలన యంత్రాంగం సర్క్యులర్ జారీ చేశారు. పరిపాలనా భవనం, అధికారుల ఛాంబర్లలోకి వెళ్లి పాలనకు ఇబ్బందులు సృష్టిస్తూ ధర్నాలు, ఆందోళనలు సరికాదన్నదే సర్క్యులర్ ఉద్దేశం అని తెలిపారు. ఇదేమి తాము కొత్తగా తీసుకున్న నిర్ణయమేమీ కాదని, 2022లోనే ఓయూ పాలక వర్గం ఈ నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు.

ఓయూ నిర్ణయాలను రాజకీయాల్లోకి లాగటం సరికాదని సూచించారు. రాజకీయాలకు ఓయూ నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల ఓయూలో జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలోనే సర్క్యులర్ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. నిజాం కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లోకి చొచ్చుకెళ్లటం, రాత్రంతా అర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ ను ముట్టడించటం, అకస్మాత్తుగా రిజిస్ట్రార్, ఉపకులపతి ఛాంబర్లలోకి చొరబడి దిగ్బంధనం చేయటం లాంటి ఘటనలు పాలనకు తీవ్ర అంతరాయాన్ని కలిగించాయని పేర్కొన్నారు. పదేపదే విధులకు అంతరాయం కలిగించటం ద్వారా విద్యార్థుల విశాల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిందేనని, అందుకు ప్రస్తుత పాలక వర్గం కట్టుబడి ఉందని తెలిపారు. ఉత్తమ న్యాక్ గుర్తింపు, ఎన్ఐఆర్ఎఫ్, క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్ కోసం జరుగుతున్న మూల్యాంకన ప్రక్రియలో పాలనా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళా జర్నలిస్టులు వారి స్వానుభవాలను చెబితే జర్నలిజంలో కొత్తగా వచ్చే మహిళలకి ప్రేరణ గా వుంటుంది

**నైతికత లేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుంది......**

**ఎన్డీటీవీ ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ ఉమా సుధీర్......**

**మహిళలు మానసిక స్థైర్యంతో ముందుకెళ్లాలి.....**

**టి డబ్లూ జే ఎఫ్ - హెచ్ యు జే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం.......**




సికింద్రాబాద్, మార్చ్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళా జర్నలిస్టుల వారి వారి స్వానుభవాలను చెబితే జర్నలిజం లోకి కొత్తగా వచ్చే మహిళలకి ప్రేరణ గా వుంటుందని, జర్నలిజం సులువు కాదనీ మహిళలకు మరింత కష్టం అని ఎన్డీటీవీ ఎగ్జిక్యూటీవ్ ఎడిటర్ ఉమా సుధీర్ అన్నారు. బితెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) సంయుక్త నిర్వహణలో ఆదివారం చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జర్నలిజం–మహిళలు– సవాళ్ళు అనే అంశం పై జరిగిన సెమినార్ లో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమా సుధీర్ మాట్లాడుతూ

నైతికత లేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుందని ఇంటిలో గృహిణిగా ఇంటి పనులలో భాగస్వామ్యం వహిస్తూనే బాధ్యతాయుతమైన జర్నలిస్టు గా మహిళలు అనునిత్యం ఒత్తిడితో పని చేస్తున్నారని చెప్పారు. ప్రతి మహిళా జర్నలిస్టు ఎందరో కథలను చూపటం లేదా రాయటం చేస్తూ వుంటారని కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటం అని అన్నారు. పురుషాధిక్య రంగంలో నాయకత్వ స్థాయి కి ఎదగడం అంత సులువు కాదని చెబుతూ స్వీయ అనుభవాలను వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యాలను ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ లకు ప్రత్యేక హక్కులు అంటూ ఏవీ లేవన్నారు. హద్దులు మించిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయని ఇది జర్నలిజం రంగంను దిగజార్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నైతికత లేని జర్నలిజం విశ్వసనీయత కోల్పోతుందని చెప్పారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక స్థైర్యంతో వుండాలన్నారు. ఇతర ఉద్యోగాలు మాదిరి జర్నలిజం కాదని,పలు సంస్థల్లో కనీస సౌకర్యాలు వుండవని చెప్పారు. అందువల్ల మహిళలు జర్నలిజంలోకి ఎక్కువగా రావటం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో నిజం చెప్పినా నమ్మని పరిస్థితికి జర్నలిజం వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు.

ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసీ చంద్ మాట్లాడుతూ... సోషల్ మీడియాలో మహిళలపై వస్తున్న ట్రోలింగ్స్ ఎదుర్కోవటం కష్టంగా మారిందని చెప్పారు. ప్రజా సమస్యలపై నిత్యం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో అన్ని విభాగాల్లో ప్రావీణ్యత సాధించాలని మహిళా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.

టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా మాట్లాడుతూ మహిళా జర్నలిస్టులపై పని ఒత్తిడి పెరుగుతోందన్నారు. జర్నలిజంలో వస్తున్న మార్పులకనుగుణంగా జర్నలిస్టులు అప్ డేట్ కావాలన్నారు.సభాధ్యక్షత వహించిన ఫెడరేషన్ ఉపాధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో మహిళలు లీడర్ గా ఎదిగటం చాలా అరుదు అన్నారు. ఎన్నో సవాళ్ళను ఇంట బయట ఎదుర్కోవటంతో మహిళా జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. సమన్వయ కర్త నాగవాణి మహిళా జర్నలిస్టుల సాధించిన విజయాలు తెలిపారు.సీనియర్ జర్నలిస్టులు సురేఖ (ఇండియన్ టివి),వాణీ పుష్ప (వార్త) , కే లలిత (నవ తెలంగాణ), దివ్య (ఆంధ్ర జ్యోతి), నవీన (10టివి), భువన (ఎన్ టివి), సన్మానం చేశారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా నాగ వాణి, మణిమాల, విజయ,రోజారాణి వ్యవహరించారు. ఖమ్మం జిల్లా నాయకులు మధు శ్రీ. సునీతతో పాటు 70మందికి పైగా మహిళా జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ ఏర్పాటు చేయాలి: పి వై ఎల్ డిమాండ్

సికింద్రాబాద్, మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రయాణికులు వాహనదారులు ఎండలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్ అన్నారు. హైదరాబాదులో ట్రాఫిక్ ఎక్కువ ఉండడం వలన వాహనదారులు సిగ్నల్స్ వద్ద అధిక సమయం వెచ్చించాల్సి రావడంతో వడ దెబ్బకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సిగ్నల్స్ వద్ద గ్రీన్ పరదాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోనే 40 డిగ్రీలు పైగా వేడి నమోదవుతుందని, దీనిని పరిగణలోకి తీసుకొని జిహెచ్ఎంసి అధికారులు నగరంలో అన్ని సిగ్నల్స్ వద్ద గ్రీన్ రూఫ్ల ఏర్పాటు చేయాలన్నారు. గత సంవత్సరం పి.వై.ఎల్ సూచన మేరకు జిహెచ్ఎంసి అధికారులు నమూనగా జిహెచ్ఎంసి కార్యాలయం సిగ్నల్ వద్ద ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువ ఉంటున్న నేపథ్యంలో నగర ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గ్రీన్ రూఫ్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ బి.ఎస్ కృష్ణ, కుంబోజి కిరణ్, కొల్లూరు భీమేష్, బంగారి శ్రీనివాస్, మల్లేష్, కోశాధికారి బాలు, ప్రకాష్, కొల్లూరు శంకర్, ఎన్ రాజు పాల్గొన్నారు.



## విద్యార్థులు డిజిటల్ విద్యపై దృష్టి సారించాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థలు....**

సికింద్రాబాద్, మార్చ్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉన్నత చదువులు చదివే విద్యార్థులు డిజిటల్ విద్యా వైపు దృష్టి సారించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థలు మేనేజ్మెంట్ కోరింది. శనివారం బాగ్ లింగంపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఆవరణలో ఎంబీఏ విద్యార్థులకు ఉద్యోగ సంపాదన ఉద్యోగంలో ఎదగడానికి అవసరమైన నైపుణ్యలపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మీసాల అప్పలయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన పద్ధతులలో వస్తున్న మార్పులను గ్రహించి ముందుకు సాగాలని కోరారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఈ డిజిటల్ యుగానికి తగిన విధంగా ఎంబీఏ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ముఖ్యమైన నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.



## అమరజీవికి నివాళులు: మురళీమోహన్ రాజు

సికింద్రాబాద్, మార్చ్16 (వాయిస్ టుడే ప్రతినిధి): పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామేశ్వరం బాల బాలికల గ్రంధాలయం లో శ్రీపొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ఉన్న అనుబంధ, సంబంధాల దృష్ట్యా నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టడం ఎంతో సంతోషకరమన్నారు. పొట్టి శ్రీరాములు చూపిన బాటలో నడుస్తూ, ఆయన ఆశయ సాధన కోసం పునరంకితమవుతామని తెలిపారు. కవి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాలను అర్పించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పరిచిన మహనీయులు పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి.లక్ష్మణ్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా 150 మంది అన్నదాన కార్యక్రమం.




హైదరాబాద్ 16మార్చ్ (వాయిస్ టుడే )ఈ సందర్భంగా శనివారం రోజు మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభాగ్యుల ఆకలిని తీర్చిన అంజమ్మ, లక్ష్మినారాయణ, వనజ, లిఖిత, ఓంప్రకాష్,గోవర్ధన్,ప్రనిత,రాములు గార్లు మరియు వారి కుటుంబసభ్యులు పాల్గున్నారు



## నిరుపేలు ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**శాసన సభ్యులు అరికెపూడి గాంధీ**

కూకట్ పల్లిబీ మార్చ్ 16(వాయిస్ టుడే): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ శ్రీ హెూలిస్టిక్ హాస్పటల్ వైద్య నిపుణులు పేద వర్గాల ప్రజలకు ఉచితంగా స్పెషాలిటీ, మరియు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అంది%శీ%చడం ప్రశంసనీయమని స్థానిక శాసన సభ్యులు అరికెపూడి గా%శీ%ధీ అన్నారు. తెలంగాణ, ఒరిస్సా సూపర్ స్పెషలిష్ట్ వైద్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీ హెూలిస్టిక్ హాస్పటల్ ప్రేమా బ్లాక్ లో ప్రతి మొదటి, మూడవ ఆదివారం నిర్వహి%శీ%చ బోతున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభి%శీ%చి ప్రసంగి%శీ%చారు. శ్రీశ్రీహెూలిస్టిక్ హాస్పటల్స్ ఛైర్మన్ డా.వి.ఎస్. రామచంద్ర మాట్లాడుతూ ఈవైద్య సేవలు ప్రత్యేకంగా నిరుపేదలకోసమని, ముఖ్యంగా గృహసముదాయలలో పనిచేసే శ్రామికులు, ఇతర ప్రదేశాలు, రాష్ట్రాల ను%శీ%డి వలస వచ్చిన వారి కోసమని, వారంతా ఈఅవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. తమ అసోసియేషన్ లో 350 మంది స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు వున్నారని, వంతుల వారీగా వారంతా నిరాటంకంగా సేవల్ని అందిస్తారని తెలిపారు. ఇతర రాష్ట్రాలను%శీ%చి ఉపాధికోసం ఇక్కడికి వలస వచ్చిన వారికి ఆరోగ్య శ్రీ లా%శీ%టి పథకాలు వర్తింపజేయోలని, వారికి ముఖ్యంగా ఈసేవలు చాలా ప్రయోజనకరమని అసోసియేషన్ ప్రథమ అధ్యక్షుడు డా.సునీల్ స్వైన్ అన్నారు. పేదలకు సేవలంది%శీ%చాలనే ఒక ఉన్నత లక్ష్యంతో ఈసేవల్ని ప్రారంభిస్తున్నామని, వారికి ఈసమాచారం తెలిసేలా చేయమని మీడియాను, ప్రజలందరిని హెూలిస్టిక్ హాస్పటల్ ఎమ్.డి. డా.తుషార కోరారు.



## అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీలో మహిళ దినోత్సవం వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

కూకట్పల్లి, మార్చ్ 16(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం నిత్య%శీ% వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు కిలో మీటర్ల పరుగు కార్యక్రమాన్ని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. వారి ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుంది అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు హామీలు మహిళలను ఉద్దేశించినవే అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ పూజిత గౌడ్, నాయకులకు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివా చౌదరి, రమణ, సలీం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మధుర నగర్ వజ్ర ప్రతిక్ అపార్ట్మెంట్ ఏజమానులు రెండు సంవత్సరాల పోరాటానికి తెలంగాణ రేరా నుంచి న్యాయం”




కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మధుర నగర్ వజ్ర ప్రతిక్ అపార్ట్మెంట్ ఏజమానులు రెండు సంవత్సరాల పోరాటం తెలంగాణ రేరా నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు కబ్జాకు గురిఅయిన మా వసతుల బ్లాక్ ను నివసిత సంఘనికి అప్పజెప్పాలని అనుకున్న కబ్జా కోరులకు బుద్ధి చెప్పి తెలంగాణ రేరా ద్వారా మాకు న్యాయం జారినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతున్నాము అని ప్లాట్స్ ఏజమానాలు అన్నారుద.



## ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు కావ్య - వినోద్ కుమార్ లను ఆశీర్వదించారు.మాలోత్ మంగ్య - పూర్ణిమ దంపతుల కుమార్తె కావ్య వివాహం ఖమ్మం లోని విద్యానగర్ కాలనీ కైకొండాయిగూడె లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాజీ జడ్పీటీసీ బాలు నాయక్ తదితరులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు మరియు సన్నిహితులు ఆకుల గాంధీ కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు శ్రీకాంత్ - రచన లను ఆశీర్వదించారు.దోమకొండ ఉపేందర్ –ఉమా కుమారుడు శ్రీకాంత్ వివాహం ముచర్ల క్రాస్ రోడ్ లోని ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆకుల గాంధీ ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ తదితరులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





## ఎంపీ వద్దిరాజు ప్రముఖ హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల,కూరాకుల, తోట లతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ సినీ హీరో సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం, తోట వీరభద్రం లతో కలిసి నూతన వధూవరులు దివ్య-వంశీకృష్ణ చైతన్యలను ఆశీర్వదించారు.జల్లెల శ్రీనివాసరావు-నిర్మల కూతురు దివ్య పెళ్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ మండలం సాయినగర్ కాలనీ వాస్తవ్యులు నిమ్మల కాశీనాథ్ యాదవ్-సునంద రాణిల ఏకైక కుమారుడు వంశీకృష్ణ చైతన్యతో ఖమ్మంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది.కిన్నెరసాని థియేటర్ ఎదురుగా కిరాణం,జాగిరి మర్చంట్ ఏసీ ఫంక్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హీరో సుమన్, బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్,నాగభూషణం, తోట వీరభద్రం తదితర ప్రముఖులతో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు పరామర్శ

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముదిగొండ మాజీ ఎంపీపి సామినేని హరి ప్రసాద్ ని మేడేపల్లి లోని వారి నివాసం లో పరామర్శించడం జరిగింది అనారోగ్యం కారణంగా ఇటీవల వారి సతీమణి సామినేని నాగమణి పరమర్ధించినారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ తో కలిసి ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామం లోని వారి నివాసంలో చిత్ర పఠానికి పుల్లు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు.



## గుండాలలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలో శివాలయ,వేణుగోపాల స్వామి ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్టాపన,ఆంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామిఅమ్మవార్లను దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ పూజలో వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చాముండేశ్వర సంతోషి మాత దేవాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- చాముండేశ్వర సంతోషి మాత దేవాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలేరు పట్టణంలో 11వార్డు లో గల చాముండేశ్వర సంతోషి మాతకు రంగనాయక స్వామి వారి దేవాలయం నుండి సారే సమర్పించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ.విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఆర్థిక వనరులు పెంచి.. పేదలకు అండగా నిలుస్తాం

### సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు

### - రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన "ప్రజాపాలన-ప్రగతి బాట" బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని అన్నారు. హైదరాబాదుకు ధీటుగా రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని.. ఇప్పటికే 6వేల500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం 800 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్దే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు. గత ప్రభుత్వం 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.

తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని.. అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్ ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం (1289) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద వంద కోట్ల రూపాయల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం నుంచి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం వేదిక వద్దకు ఒగ్గు కళాకారుల నృత్యంతో, బంజారా కళాకారుల థింసాతో, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొని, సభనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జ్ మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు జంగా రాఘవ రెడ్డి, సిరిసిల్ల రాజయ్య, కార వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ ప్రేమ అభిమానం నన్ను ఈ స్థానంలో నిలబెట్టాయి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం మార్చి 16 ( వాయిస్ టుడే ): ముస్లింల ప్రేమ అభిమానం ఆప్యాయతలే ఈ స్థానంలో నిలబెట్టాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం తనను కలిసిన ఖమ్మం రూరల్ , ఎదులాపురం మున్సిపాలిటీ ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి , తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు తనను ప్రేమ, అభిమానం ఆప్యాయతలు ఏ విధంగా పంచారో శీనన్న గూడా అదేవిధంగా వారి కష్టాలలో, అవసరాలలో పిలిచే పలికే వ్యక్తిగా గతంలో ఎలా ఉన్నాను అలాగే ఉంటానని పేర్కొన్నారు. ఖమ్మంలో రూరల్ మండలంలో , ఏదులాపురం మున్సిపాలిటీలో ముస్లింలు చెప్పిన సమస్యలను త్వరిత గతీతంగా రెవెన్యూ శాఖ నాదే కాబట్టి ,పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. మసీదు ,షాదీ ఖానా విషయాలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని , అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఏదో ఒక రోజు వచ్చి, ఇఫ్తార్ విందు ఏర్పాటుపై మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదులాపురం మున్సిపాలిటీ , కమ్మ రూరల్ మండలం జే ఏ సి నాయకులు సయ్యద్ సాదిక్ అలీ , మహమ్మద్ గౌస్ పాషా , మహమ్మద్ హుస్సేన్ , షేక్. నజిరుద్దీన్ , మొయిన్, హసన్, యాసీన్ , జబ్బార్,




ఆరిఫ్, రషీద్ ,ఖలీల్ , జానీ ,జావేద్, జాఫర్, యాసిన్, నవాబ్ ,షరీఫ్ ,రఫీ ,జానీ ఖాన్ ,మౌలాలి ,మిర్జావలి ,యూసుఫ్, మస్తాన్ ,ఖాదర్ ,అబూబకర్, మదార్ , మహబూబ్ సాహెబ్ , బాజీ లు ఎదులాపురం మున్సిపాలిటీ , ఖమ్మం రూరల్ మండలం లోని ముస్లిం మైనార్టీ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

# హై-టెన్షన్ వైర్ల కింద నిర్మాణం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

### హై-టెన్షన్ వైర్ల ముప్పు: నివాసితులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

జూబ్లీహిల్స్ 16 మార్చ్ (వాయిస్ టుడే ) రహేమాత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్‌లో నిర్లక్ష్యం మరియు ఉదాసీనత యొక్క ఆందోళనకరమైన ధోరణిని ఒక బహిరంగ ప్రకటన వెలుగులోకి తెచ్చింది, ఇక్కడ హై-టెన్షన్ వైర్లకు దగ్గరగా భవనాలు నిర్మించబడ్డాయి. విద్యుత్ శాఖ నుండి పదేపదే నోటీసులు ఉన్నప్పటికీ, నివాసితులు తమ భద్రతకు గణనీయమైన ముప్పు కలిగించే నిర్మాణాలను నిర్మిస్తున్నారు.

గత 15 సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం కనీసం ఒక సంఘటన జరుగుతోంది, దీని ఫలితంగా ఆస్తి నష్టం ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. విద్యుత్ శాఖ ఏటా రెండు నోటీసులు జారీ చేసి, హై-టెన్షన్ వైర్ల దగ్గర భవనాలను నిర్మించడం వల్ల కలిగే ప్రమాదాల గురించి యజమానులను హెచ్చరిస్తోంది. అయితే, ఈ హెచ్చరికలు చెవిటి చెవిన పడ్డాయి, పౌరులు భద్రతా నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలను నిర్మిస్తున్నారు. హై-టెన్షన్ వైర్ల ముందు భవనాలను నిర్మించే యజమానులకు విద్యుత్ శాఖ అధికారులు ప్రతి సంవత్సరం నోటీసులు జారీ చేస్తున్నారని ఒక యజమాని అంగీకరించారు. అయినప్పటికీ, యజమానులు భద్రత కంటే నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ హెచ్చరికలను విస్మరించాలని ఎంచుకున్నారు.



పరిస్థితి ఒక భయంకరమైన టైమ్ బాంబ్ లాంటిది, విపత్తును విప్పడానికి వేచి ఉంది. ఈ నిబంధనలను ఉల్లంఘించే యజమానుల నుండి భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని మరియు జవాబుదారీతనం పెంచాలని నివాసితులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

విషాదకరంగా, తాజా సంఘటనలో పెయింటింగ్ కార్మికుడు ఫిరోజ్ మరణించాడు, అతను హై-టెన్షన్ వైర్ నుండి విద్యుదాఘాతం కారణంగా మరణించాడు. ఈ సంఘటన ఒంటరిగా జరిగినది కాదు, ఎందుకంటే 2019లో ఇలాంటి సంఘటన జరిగింది, దీని ఫలితంగా తన టెర్రస్‌పై పనిచేస్తున్న భవన యజమాని మహ్మద్ ఇక్బాల్ మరణించాడు. ఇటీవలి సంఘటనలో, ఇద్దరు బాలురు కూడా షాక్ తో ప్రమాదం జరిగింది... వారిలో ఒక బాలుడు ప్రస్తుతం యెల్లారెడ్డి గూడలోని రాజా నర్సింగ్ హోమ్‌లో చేరాడు, మరొక బాలుడు స్వల్ప గాయాలతో ఇంటికి తిరిగి వచ్చాడు.

ఆశ్చర్యకరంగా, ఈ సంఘటనలు జరిగినప్పటికీ, ఏ బస్తీ నాయకుడు సంఘటన స్థలాన్ని సందర్శించలేదు, దీని వలన నివాసితులు నిర్లక్ష్యం చేయబడ్డారని మరియు విస్మరించబడ్డారని భావిస్తున్నారు. హై-టెన్షన్ వైర్ల దగ్గర భవనాలు నిర్మించేటప్పుడు భద్రతా ప్రోటోకాల్ పట్ల ఎక్కువ అవగాహన మరియు కట్టుబడి ఉండవలసిన అవసరాన్ని ఈ సంఘటన హైలైట్ చేస్తుంది. ప్రజా భద్రతను నిర్ధారించడానికి యజమానులు మరియు అధికారులను జవాబుదారీగా ఉంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెబుతుంది.

# పొట్టిశ్రీ రాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది?

**ఆయన గొప్ప దేశభక్తుడు స్వాతంత్ర్య సమరయోధుడు**

**హరిజనోద్ధరణ ఉద్యమం చేశారనే సంగతి మర్చిపోయారా?**

**ఆంధ్రా మూలాలుంటే పేర్లు మార్చేస్తారా?**

**ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి పేర్లను కూడా మార్చే దమ్ముందా?**

**ట్యాంక్ బండ్ పై ఉన్న ఆంధ్రుల విగ్రహాలను తొలగించే దమ్ముందా?**

**తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోండి**

**దేశభక్తులు, ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పండి**

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫైర్.**

**కరీంనగర్ లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి అర్పించిన సంజయ్**




కరీంనగర్, మార్చి16 (వాయిస్ టుడే): పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు,గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు.అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముంది. తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు.తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదు.కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదు అని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు.సీపీఐ నాయకులు ప్రతిపాదిస్తే సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారని వాపోయారు. సీఎం తీరు దేశభక్తులు,స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే దీనిని అడ్డుకోవాలని,అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించకుండా గవర్నర్ ను కోరాలని అభ్యర్థించారు.అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములంటే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదు గొప్ప దేశభక్తుడు.స్వాతంత్ర్య సమరయోధుడు.మంచి ఉద్యోగం,ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి.మహాత్మాగాంధీజీకి ఇష్టమైన వ్యక్తి.1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిండు.సత్యాగ్రహ్,క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించిండు. చరఖా వ్యాప్తికి కృషి చేసిండు. హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడు. పొట్టి శ్రీరాములు లాంటోళ్లు నావద్ద 10 మంది ఉంటే చాలు ఎప్పుడో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చేటోడిని అని మహాత్మాగాంధీ బహిరంగంగానే చెప్పారంటే ఆయన ఎంత గొప్పవాడో అర్ధం చేసుకోవాలి.అట్లాంటి మహనీయుడు పేరును తొలగించి తీరని అవమానం చేయడమేంది? అని మండిపడ్డారు. మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు. ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసిన పొట్టి శ్రీరాములును కూడా పిచ్చివాడిగా ముద్ర వేయాలని చూసింది. అని పేర్కొన్నారు. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా? కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా? అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయి.వాటిని కూడా తొలగిస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరామలు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం.అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, మాజీ అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు నగునూరిరాజేందర్, ఉపాధ్యక్షులు కొడిత్యాల సురేష్ ,సంతోష్,జనరల్ సెక్రటరీ పెద్ది వేణుగోపాల్ ,కోశాధికారి సుద్దాల వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ , కరీంనగర్ ఆర్యవైశ్య ప్రముఖులు ,సేవ కేంద్రం డైరెక్టర్లు, అభ్యుదయ సంఘం, వాసవి క్లబ్ ప్రతినిధులు ఏ వి మల్లికార్జున్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పల రామేశం, కొంజర్ల శ్రీకాంత్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయి కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికాంటి భాగ్యలక్ష్మి, గుండా చంద్రమౌళి, తోడుపునూరి రాకేష్, కొండూరి సత్యనారాయణ,దొంతుల మనోహర్, సుర శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, నలుమాచు విజయ్, పెద్ది శ్రీనివాస్, రాచామల్ల భద్రయ్య, గర్రెపల్లి శ్రీకాంత్, కేశెట్టి మహేష్, కాచం మహేష్, తోడుపునూరి హరి, అలెంకి సంతోష్,మెహెర్, అమరేందర్, కన్న సాయి, సూరజ్, రాహుల్, రామిడి శ్రీధర్, రేగురి మారుతి, పుల్లూరి అశోక్, కైలాస నవీన్, పబ్బ జ్యోతి, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం

కరీంనగర్, మార్చి 16 (వాయిస్ టుడే): బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నందున పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అహంకారంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు ఇందిరా చౌక్ వద్ద దహనం చేశారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణించితే ఆ కుటుంబాలను పరామర్శించడానికి మరియు ఆనాడు పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేసిన దళిత కుటుంబాలను పరామర్శించడానికి మీరా కుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళిత నాయకున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా అనేక రకాలుగా దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆకారపు ఆకారపు భాస్కర్ రెడ్డి,కర్ర రాజశేఖర్,గడ్డం విలాస్ రెడ్డి,సమద్ నవాబ్,దండి రవీందర్,గంట శ్రీనివాస్, మేకల నర్సయ్య ముక్క భాస్కర్,బొబ్బిలి విక్టర్,కుర్ర పోచయ్య, ఆస్తపురం రమేష్, షభానా మహమ్మద్, జిడి రమేష్, జ్యోతిరెడ్డి,నెల్లి నరేష్,ఊరడి లత,రజితా రెడ్డి, మహాలక్ష్మి, సలీమొద్దిన్,కీర్తి కుమార్, జూపాక సుదర్శన్, అనిల్ కుమార్, వాడి వెంకట్ రెడ్డి, ఉప్పరి అజయ్,మాసుం ఖాన్,బషీర్ మహమ్మద్ భారీ, నదీం, ఖలీల్, జమీల్, లక్ష్మణ్,రాజ్ కుమార్ పాల్గొన్నారు.




## కారు ఎక్కిన కాంగ్రెస్ యూత్ నాయకులు

**తెలంగాణాకు కేసీఆర్ యే శ్రీ రామరక్ష**

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 16: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో తీర్థం పుచ్చుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేసారని తెలిపారు. అబద్దాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందని అన్నారు. తెలంగాణకు కేసీఆర్ యే శ్రీరామ రక్ష అని ప్రతి ఒక్కరు నమ్ముతున్నారన్నారు. కనుక రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ అజ్జూ, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య, గుంటి శంకర్, నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షులు కట్ట గోవర్ధన్, బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, సోషల్ మీడియా కన్వీనర్ లు కమల్ గౌడ్, మ్యాకల మహేష్, గ్రామ శాఖా అధ్యక్షులు రాజారామ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి16 (వాయిస్ టుడే): సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి మరియు ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కిషోర్, ఆదిత్యలను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.




**మాయన్మార్ సైబర్ క్రైమ్ బాధితుడు కేంద్ర ప్రభుత్వం చొరువతో విడుదల అయి వచ్చిన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల రంగంపేట గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి కరీంనగర్ లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి ధన్యవాదాలు తెలియచేశాడు.**

## వన్ నేషన్,వన్ ఎలక్షన్ ( జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు

**లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రజా ధనం ఆదా.**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



కరీంనగర్, మార్చి16 (వాయిస్ టుడే): వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల)తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని, లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమం కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రోగ్రాం కన్వీనర్,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు,లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు.1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని,1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు,లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని,వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా,ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆ దిశగానే 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా,దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు,ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల,అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు.ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు.దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ,రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని, అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి,అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు.కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే,లోక్‌సభ,రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని,అనంతరం

100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు,కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని,ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని,కొన్ని పార్టీలు జమిలి,ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు,పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం,కో కన్వీనర్ మాడ వెంకటరెడ్డి, మాజీ మేయర్ శంకర్, సునీల్ రావు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.




## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్,మార్చి16 (వాయిస్ టుడే): మాధవ సేవ సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక కిసాన్ నగర్ బస్తి లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో కరీంనగర్ ప్రముఖ ఈఎన్టి స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి,డాక్టర్ రవి కాంత్,డాక్టర్ జయప్రకాష్ , డాక్టర్ ప్రమోద్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్, డాక్టర్ సందీప్,డెర్మటాలజీ డాక్టర్ వికాస్ లాహోటి, ఆర్ఎంఓ డాక్టర్ నవీన, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శేష శైలజ, డాక్టర్ గంగాధర్ , డాక్టర్ సందీప్, మేడికో చక్రవర్తుల సుబ్రహ్మణ్యంలు పాల్గొని వారి వైద్య బృందంతో శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో ప్రధానంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించి మధుమేహ మోతాదులను తెలియజేశారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు అశ్రద్ధ నిర్లక్ష్యం చేయవద్దని, వైద్యుల సలహాలు, సూచనల ప్రకారం నడుచుకుంటూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.ఈ ఉచిత వైద్య శిబిర కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కూర తిరుపతి,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ సహావ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి,మాధవ సేవ సమితి కరీంనగర్ సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్,సభ్యులు నగనూరి చంద్రశేఖర్, బోయిని పురుషోత్తం, రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాయన్మార్ సైబర్ క్రైమ్ బాధితుడు కేంద్ర ప్రభుత్వం చొరువతో విడుదల అయి వచ్చిన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల రంగంపేట గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి కరీంనగర్ లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి ధన్యవాదాలు తెలియచేశాడు.



## యాదవ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

### బోనమెత్తిన ఏ ఏం సి చైర్మన్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 16బీ చౌడలమ్మ కళ్యాణం లో భాగంగా యాదవ కులస్తులు ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే చౌడలమ్మ కళ్యాణంలో భాగంగా మొదటిరోజు పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.మహిళలు ఉపవాసంతో నేత్తిన బోనాలు పెట్టుకొని డప్పు చప్పుల మధ్య బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా బయలుదేరి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఏ ఏం సి చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్ యాదవ కులాస్తులు కొండవేని మల్లయ్య , బోయిని పరశురాములు , బోయిని మల్లేశం , బోయిని రాజేశం , బొయిని రాజు,కొండవెని నాగరాజు, కొండవేని మహేష్ ,ఈదుల మహేష్ ,బోయిని మల్లేశం, ల్యాగల అనిల్, చౌదరి వెంకటేశం, చౌదరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



## బడ్జెట్ కేటాయింపుల్లో విద్యావ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలి

కరీంనగర్, మార్చి 16 (వాయిస్ టుడే): ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బడ్జెట్ లో విద్యావ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలోవిద్యారంగానికి బడ్జెట్ సమావేశంలో 30 శాతం నిధులు కేటాయించాలి అని తెలుపుతూ తీర్మానం చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్ ఏ కాలంలో విడుదల చేయాలి. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ గురుకులాలకు నూతన భవనాలు మంజూరు చేయాలి. యువజన రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అమలు చేయాలి. యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి. ఈ కార్యక్రమంలోడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, తిరుపతి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు మహేందర్, యుగేందర్. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.



## దేశం గర్వపడేలా క్రీడల్లో రాణించాలి...

### క్రీడాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ మార్చ్ 16 (వాయిస్ టుడే): దేశం మొత్తం గర్వించేలా క్రీడల్లో రాణించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాద్ లోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో ప్రారంభమైన జిల్లా స్థాయి హాకీ పోటీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. క్రీడాకారులు క్రీడలను ఆడడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. శారీరక ఉల్లాసం తో పాటు మానసికంగా కూడా చాలా దృఢంగా తయారవుతారని అన్నారు. క్రీడలు, క్రీడాకారులు అంటే తనకెంతో ఇష్టమని, గతంలో తాను కూడా ఇండియా టీంలో క్రికెట్ ఆడానని గుర్తు చేశారు.

హుజురాబాద్ లో హాకీ ఆడి చాలామంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలో కూడా రాణించారని గుర్తు చేశారు. అలాగే హాకీలో దేశం తరఫున ఆడి హుజురాబాద్ కు ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా హుజురాబాద్లో కూడా మంచి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు 10 కోట్ల రూపాయలు కూడా మంజూరు చేశారని అన్నారు. హుజురాబాద్ లో ఒక అద్భుతమైన స్టేడియం నిర్మించాలనుకుని మొదలయ్యే సమయానికి ఎన్నికలు వచ్చాయని అన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారగానే కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ స్టేడియాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దాల్సింది ఉండగా స్టేడియం కోసం వచ్చిన నిధులను ఆపి ఇక్కడి క్రీడాకారులను అవమానపరిచిందన్నారు. వెంటనే హుజురాబాద్ స్టేడియం కోసం గతంలో కేటాయించిన 10 కోట్ల నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి క్రీడాకారులపై ప్రేమ ఉంటే వెంటనే 10 కోట్ల నిధులతో స్టేడియాన్ని నిర్మించి క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ సింగ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్ల , మరియు,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అంటే విలువలేదు.. గవర్నర్ అంటే గౌరవం లేదు

**ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా?**

**దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు**

**కేటీఆర్, హరీష్ సమర్థించడంలో అర్థం ఏంటి?**

**దళిత ప్రజా ప్రతినిధులు సమర్థిస్తున్నారా?**

**కేటిఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ, వాయిస్ టుడే: అసెంబ్లీలో స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్పిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కి కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యాంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ది కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మటడిపడ్డారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు.. ఉద్యమకారులను, వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే నాయిని హెచ్చరించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ ను ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని దళిత, ప్రజాసంఘాలను ఎమ్మెల్యే నాయిని ప్రశ్నించారు. కేసిఆర్, కేటిఆర్ లకు మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల, బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్, హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

తొర్రూరు, మార్చి 16 వాయిస్ టుడే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన నేపథ్యంలో ఆదివారం తొర్రూరు లో స్థానిక బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఈసందర్బంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు-66 మోసాలతో మోసపూరితంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది అని తెలిపారు. అబద్దాలు,మాయమాటలతో మోసాలతో ఎంతో కాలం ప్రజలను మభ్యపెట్టి పాలన కొనసాగలేదు అని తెలిపారు. కేసిఆర్ తరహాలో రేవంత్ రెడ్డి సర్కారు నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను అక్రమంగా అరెస్టు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేస్తున్నాడని కేసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుంద న్నారు.



## పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మోతె విక్రమ్

వాయిస్ టుడే తొర్రూరు మార్చి 16: తొర్రూరు పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజారులో ఆదివారం తొర్రూరు పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన రేగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఆ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెండెమ్ రమేష్, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్ , సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్, రేగొండ రామకృష్ణ, పాము వెంకట సోములు, బత్తుల జనార్ధన్, కొండబత్తుల ఈశ్వర్, చందా సోమనాథం, రేగొండ రవి, ఉపేందర్, వెలిగేటి సత్యం, పంపాన మహేష్, తుమ్మ కుమార్, దుస్స వెంకటయ్య, జంజిరాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం అందజేత



వాయిస్ టుడే తొర్రూరు మార్చి 16బీ తల్లి,తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ దంపతులు అండగా నిలిచారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతోష్ కు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీత రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సంతోష్ కుటుంబం చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు. కుమారుని పార్టీకి అంకితం చేయడంలో తండ్రి రాములు పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్న సంతోష్ కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ పార్టీ

గ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్,బిసి సెల్ అధ్యక్షుడు కొమ్ము శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ, బోజ్యా తండా గ్రామ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు బంధు వెంకన్న, మాలోత్ రవీందర్,కొమ్ము యాకన్న,మాలోత్ బాబురావు, జాటోత్ రామ్ లాల్, జాటోత్ శ్రీను, బానోత్ రామచంద్రు, నేతావత్ రాములు, బానోత్ తేజ నాయక్, మాలోత్ యాకు నాయక్,మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించకుంటె ఆస్థులు జప్తు, సౌకర్యాలు కట్

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 16 : ఆస్తిపన్ను, నల్లా పన్ను,చెల్లించని వారి ఆస్తులు జప్తు, సౌకర్యాలు నిలిపి వేయాలని కమిషనర్ గారు ఆదేశించినారు మొండి బకాయిదారుల పై కటినంగా వ్యవహారించాలని తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ల తో శనివారం నిర్వహించిన సమావేశంలో కమిషనర్ పి.శాంతికుమార్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ లోపు ?? శాతం ఆస్తిపన్ను, నల్లా పన్ను వసూలు చేయాలని సూచించారు. పన్ను చెల్లించకుంటే మున్సిపాలిటీ నుండి కల్పించే త్రాగునీటి కనెక్షన్ కట్ చేయాలని ఆదేశించినారు గత సంవత్సరం 90 శాతం వసూలు పూర్తి చేసామని ఈ సంవత్సరం ?? శాతం వసూలు పూర్తి చేయాలని ఆదేశించారు తొర్రూరు పట్టణ ప్రజలు ఇండ్ల యాజమానులు సహకరించలాని పట్టణ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కట్టస్వామి వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు





## ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, మార్చి 16 (వాయిస్ టుడే) : ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఇల్లందు పట్టణం జేకే కాలనీలో కొత్తగా మంజూరైన 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలించి పేదలకు ఎటువంటి న్యాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఓర్వలేక కాకిగోల చేస్తుందని తెలిపారు. వారి విమర్శలు తిప్పికొట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఇల్లందులో రూ. 35కోట్లతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా విద్యకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా 58నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి రూ. 200కోట్ల చొప్పున మొత్తం 11,600కోట్లను కేటాయించుకోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని నియోజకర్గాల్లోనూ ఈ స్కూల్స్ కి శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు.